తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
11 ఏప్రిల్ 2026
Follow :

# దక్షిణ తెలంగాణకు కేంద్ర బిందువు మహబూబ్‌నగర్

- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ రిఫరల్ ఆసుపత్రిగా అభివృద్ధి
- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరం ప్రారంభించిన మంత్రి
- పాత పాలమూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మహిళా స్వయం సంఘాల సభ్యుల కోసం హెల్త్ స్క్రీనింగ్ పైలెట్ ప్రాజెక్ట్

**మహబూబ్‌నగర్ బ్యూరో ఏప్రిల్ 10(జనంసాక్షి) :** మహబూబ్ నగర్‌లో మెడికల్ సేవలు, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రభుత్వ దృష్టి సారించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో వైద్య ఆరోగ్య శాఖ ఈ నెల 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయుష్, హోమియోపతి, యునాని వైద్య శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన సందర్శించారు. అనంతరం మెడికల్ కాలేజీ,నర్సింగ్ కాలేజీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను, మెడికల్ కాలేజీలో,నర్సింగ్ కాలేజీ లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా కావలసిన మౌలిక సౌకర్యాల కల్పన,సమస్యలు గురించి వారి నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజ నర్సింహా మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాను దక్షిణ తెలంగాణ వైద్య రంగానికి కేంద్రంగా సూపర్ స్పెషాలిటీ సేవలతో రిఫరల్ ఆసుపత్రి గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. మెడికల్ కాలేజ్‌లో సీట్ల పెంపు, పీజీ కోర్సుల విస్తరణ, విద్యార్థులకు వేర్వేరు హాస్టల్ సదుపాయాలు, ఆడిటోరియం నిర్మాణం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కొత్త టీచింగ్ హాస్పిటల్ భవనం పనులు త్వరలో పూర్తిచేసి, జూన్ నెలలో ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే, టీచింగ్ హాస్పిటల్ ప్రారంభంతో పాటు హాస్టల్స్ భవనం ఆడిటోరియం నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మెడికల్ కాలేజ్‌లో ప్రస్తుతం ఉన్న 21 విభాగాలకు అదనంగా మరో 14 డిపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసి, హైదరాబాద్ లోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు ధీటుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ముఖ్యంగా సర్జికల్ విభాగాలను బలోపేతం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. టీచింగ్ ఫ్యాకల్టీ కొరతను తీర్చేందుకు భారీగా నియామకాలు చేపడుతున్నామని, 607 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ చేపట్టినట్లు ఇప్పటికే 172 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామక ఉత్తర్వులు ఇచ్చామని తెలిపారు. ప్రొఫెసర్ ఖాళీలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేస్తామని



తెలిపారు. 2232 నర్స్ లను రాష్ట్రం లో కొత్తగా నియామకం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలో ఉన్న 100 నుండి 150 పడకల సెకండరీ ఆసుపత్రులను కూడా బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని తెలిపారు. ప్రతి 30 నుండి 35 కిలోమీటర్ల పరిధిలో థర్డ్ లెవెల్ ట్రామా కేర్ సెంటర్లను, ప్రతి 25 కిలోమీటర్ల పరిధిలో ఒక డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మహబూబ్‌నగర్ ప్రాంతంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం మంత్రి దామోదర రాజనరసింహ పాత పాలమూరు లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం హెల్త్ స్క్రీనింగ్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో మహబూబ్ నగర్ రూరల్, భూత్పూర్, చిన్న చింతకుంట, దేవరకద్ర, హన్వాడ ఐదు మండలాలలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, జిల్లా కలెక్టర్ ఖుష్బు గుప్తా, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మేయర్ గుమ్మాల మమత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, 45 వ డివిజన్ కార్పొరేటర్ సల్మాన్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, సాదతుల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 10(జనం సాక్షి) :** యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుం దని, రోజూవారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా దినచర్య అలవ ర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టి యన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ 271వ జయం తినిపురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) దినోత్సవ యోగ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారానే సంపూర్ణమైన ఆరోగ్యం సాధ్యమవు తుందని ప్రజల దినచర్యలో యోగా ఒక భాగంగా అలవర్చుకో వాలని ఉదయం గంట పాటు యోగ చేయడం ద్వారా శరీరం మెదడు చురుకుగా పనిచేస్తాయని తెలిపారు. పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సంపూర్ణమైన ఆరోగ్యం ద్వారా మాత్రమే మనిషి తన ఆశలను ఆశయాలను ఉన్నత లక్ష్యాలను సాధించ వచ్చని పేర్కొన్నారు. సమయం దొరికినప్పుడల్లా తాను యోగా చేస్తానని తెలిపారు. తన సోదరి ద్వారా యోగా నేర్చుకున్నా నని ఆయన చెప్పారు. బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ మాట్లాడుతు యోగా జీవితంలో భాగం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ ప్రముఖులు, వైద్యులు, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆశా కార్యకర్తలు, పతంజలి సభ్యులుఆయుష్ సిబ్బంది, యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ చంద్రమోహన్, డిఆర్డిఏ మొగులప్ప, యోగా శిక్షకులు సురేష్, మెడికల్ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## గ్రామీణ యువత ప్రతిభకు వేదికగా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య

**మక్తల్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** గ్రామీణ యువత ప్రతిభకు వేదికగా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య అన్నారు. శుక్రవారం ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో క్రీడా పోటీలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కొండయ్య ప్రారంభించారు. భారతదేశంలోని అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో ఈ యొక్క క్రీడా పోటీలను నిర్వహిస్తున్నమని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి ప్రతిభను వెలికితీయాలని ఉద్దేశంతోనే ఈ యొక్క క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువకులు, క్రీడాభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని అన్నారు. ఈ క్రీడా పోటీలను మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో, చివరగా పార్లమెంటు స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకటేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు దేవరింటి నరసింహారెడ్డి, కల్లూరి నాగప్ప, కావలి వెంకటేష్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పికె నరసింహ, కౌన్సిలర్ టపా కృష్ణ, మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జయానంద రెడ్డి, నల్లెనరసప్ప, నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్, మాజీ కౌన్సిలర్ నరసింహ, బీజేవైఎం జిల్లా నాయకులు మహేష్ సాగర్, పట్టణ నాయకులు విద్యాసాగర్, బ్యాటరీ రాజు, చందాపూర్ రాము పాల్గొన్నారు.



## ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి శాశ్వత తొలగింపు

**అయిజ, ఏప్రిల్ 9 (జనంసాక్షి) :** అయిజ మండలం ఎక్లాస్పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా అవుట్సోర్సింగ్ విధానంలో పనిచేసిన బోయ రంగన్న గత నెల 13న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడితో బిల్లులు మంజూరు చేసేందుకు లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీకి పట్టుబడ్డారు. పంచాయతీ కార్యదర్శి రంగన్న పై నేరారోపణ రుజువు కావడంతో శాశ్వతంగా విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని అధికార యంత్రాంగం నిబద్ధతతో, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై, అవినీతికి పాల్పడే వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

# వరి కొనుగోలు కేంద్రాలపై అవగాహన కార్యక్రమం

**రేవల్లి, ఏప్రిల్ 10 (జనంసాక్షి)**




గోపాల్ పేట రైతు వేదిక నందు యాసంగిలో వరి కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట, రేవల్లి, ఏదులలోని వ్యవసాయ విస్తరణ అధికారులు, ఐకెపి, పీఏసీఎస్ కేంద్రాలకు చెందిన వరి కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరి కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకోవలసిన చర్యలు, సన్న రకాలను గుర్తించే మైక్రో డయల్ మీటర్ పైన, వరి లో నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ పి.రాణి, సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్, రేవల్లి, ఏదుల మండల వ్యవసాయ అధికారులు,ఐకెపి సెంటర్‌ల సిబ్బంది, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ప్రభుత్వ ఉద్యోగులు

**- మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం**
**- ఆర్థిక సాయం చేసేందుకు యువత ముందుండాలి**

**మహమ్మదాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి)**



పేదవారికి ఆర్థికసాయం చేసేందుకు యువత ముందుండాలని, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి.చంద్రయ్య అన్నారు. మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన, తిరుమలి ఈదెమ్మ అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. విషయము తెలుసుకున్న, గాధిర్యాల్ గ్రామ ఎస్సీ కాలనీ ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్ వెంకటయ్య, టెక్నికల్ అసిస్టెంట్ జి ఆంజనేయులు, ఏఆర్ కానిస్టేబుల్ జి శ్రీనివాసులు,జి ఆనంద్ కుమార్,టి లక్ష్మణ్, జి గోపాల్,టి రామచంద్ర,టి అంజలయ్య, ప్రభుత్వ ఉద్యోగులుగా పదవులు పొందుతూ,తమకు తోచినంత ఆర్థిక సహాయం మృతి చెందిన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య, కొండమొల్ల చిన్నయ్య, ఇరివింటి వెంకటయ్య,జి అంజలయ్య, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య,వర్తక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

**- ప్రారంభించిన చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**



**పెబ్బేరు ఏప్రిల్ 10 (జనంసాక్షి)**

ఎండలు అగ్నిగుండంలా మారినా నేపథ్యంలో బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి పట్టణ ఆర్యవైశ్యులు, వర్తక సంఘం కిరాణం అసోసియేషన్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలోని శ్రీ విద్యా బుక్ సెంటర్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ?వేసవి తాపం దృష్ట్యా వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రయాణికులు, బాటసారులకు ఇబ్బంది కలగకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మంచి నీటిని అందించడం మంచి లక్షణం అని అన్నారు. సమాజంలో సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ?పట్టణంలోని ఇతర సంఘాలు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు హరి శంకర్ నాయుడు, మన్యం, పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కిరాణం అసోసియేషన్ సభ్యులు సుబ్బయ్య, నాయకులు షకీల్, బుర్రమోని రాములు యాదవ్,వినేయ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**- అంగన్వాడి వర్కర్స్‌కు మొబైల్ ఫోన్లు అందజేత**

**కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 10,(జనంసాక్షిన్యూస్):**





నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, అంగన్వాడి టీచర్లకు సెల్ఫోన్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేయడం జరిగింది.కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, కల్వకుర్తిమండలం,పట్టణానికి చెందిన 40 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, అందజేసిన ఎమ్మెల్యే అనంతరం అంగన్వాడీ వర్కర్లకు మొబైల్‌ఫోన్స్ అందజేశారు. మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డినూతన వాహనాన్ని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు వరంగా మారాయన్నారు. సీఎంఆర్‌ఎఫ్ నిరుపేద రోగులపాలిట సంజీవని గా మారిందన్నారు.పేదలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలనలో నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి కావాల్సిన సౌకర్యాలు అందించడమే కాంగ్రెస్ ముందున్న లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కల్వకుర్తి మండల అధ్యక్షులు బాల్ రెడ్డి,కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్లు, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి,కల్వకుర్తి సర్పంచ్‌లు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టిఎన్ జీవోఎస్ సమస్యలు పరిష్కరించాలి

**మఖ్తల్, ఏప్రిల్ 10 (జనంసాక్షి)**



మక్తల్ మండలంలోని ఐబి బంగ్లా లో టిఎన్ జీఓఎస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, పరిష్కార మార్గాలపై సంఘాల ప్రతినిదులందరం సుదీర్ఘంగా చర్చించి పలు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో ఎకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి. హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానంనుపునరుద్ధరించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఏప్రిల్ 17న మండల, డివిజన్ కేంద్రాల్లో భోజన విరామ సమయంలో తహసీల్దార్లకు మెమోరాండంలు ఇచ్చి ప్రభుత్వానికి నివేదిక చేరేలా చూడటం, మే 5 జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లుకు వినతిపత్రాలు అందజేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ యూనిటీ ప్రెసిడెంట్ మునావర్ అలీ, జనరల్ సెక్రెటరీ మదన్ మోహన్ రెడ్డి, ట్రెజరీ విజయ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ మునెప్ప, జాయింట్ సెక్రటరీ యాదగిరి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుజాత, విష్ణుప్ప, బాలరాజు, వైస్ ప్రెసిడెంట్ మురళీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విధులలో బాధ్యతాయుతంగా ఉండాలి : జిల్లా నోడల్ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ



**వీపనగండ్ల, ఏప్రిల్ 11(జనంసాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా మెడికల్ మోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఆసుప ఎండాకాలంలో ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలకు పలు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. ఎండ తీవ్రత వలన వడదెబ్బకు గురే అవకాశం ఉన్నందున ఉద్యోగులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఓఆర్ఎస్ పాకెట్లు, పారాసెటిమల్ మెడికల్ కిట్లను సిద్ధంగా ఉంచాలని కోరారు. ఉపాధి హామీ కూలీల కు ఎండ తీవ్రత వలన వడదెబ్బ కలిగి అవకాశం ఉన్నందున వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, ఆయుష్ డాక్టర్లు, ఏఎన్‌ఎం, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజారోగ్య సంక్షేమామే ప్రభుత్వ లక్ష్యం

**- గ్రామ సర్పంచ్ - మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**



**వెల్దండ ఏప్రిల్ 10 (జనంసాక్షి):**

ప్రజారోగ్యంపై నిరంతరం వైద్య అధికారులు పనిచేస్తున్నారని గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు.మండల కేంద్రంలోని వెల్దండ సబ్-సెంటర్ పరిధిలో ఎన్ సి డి (అంటు వ్యాధులు కాని వ్యాధులు)స్క్రీనింగ్ కార్యక్రమాన్ని మండల వైద్య అధికారిని డాక్టర్ సింధు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన చికిత్స చేస్తారని, మందులు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాధ, పర్యవేక్షకులు మురళీ కృష్ణ, మనోజ్ కుమార్, వార్డు సభ్యులు గుద్దటి కిష్టల్, ముదికొండ కవిత రమేష్,పిల్లి దేవేందర్, ఆరోగ్య కార్యకర్త జహంగీర్ బీ,ఆశా కార్యకర్తలు యాదమ్మ,సుజాత, అనిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ కౌన్సిలం నాజియా మక్బూల్...
- 18వ వార్డులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం...

**కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 10,(జనంసాక్షి):** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ పేర్కొన్నారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డులో ఉన్న పాత మున్సిపాలిటీ కార్యాలయంలోని బస్తీ దవాఖానలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,స్థానిక కౌన్సిలర్ నాజియా మక్బూల్ లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్ ,జ్వరం వంటి సామాన్య రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలి పారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అన్యూహ స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు రేష్మబేగం, వైద్య శిబిరం,బస్తీ దవాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఐనూలు గ్రామపంచాయతీ సందర్శించిన

# అదనపు కలెక్టర్ : జీవి శ్యామ్ ప్రసాద్ లాల్





**అచ్చంపేట ఏప్రిల్ 10 (జనంసాక్షి)**

మండల పరిధిలోని ఐనూలు గ్రామపంచాయతీని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, జీవి శ్యాంప్రసాద్‌లాల్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ వారి సమస్యల గురించి తెలుసుకున్నారు అనంతరం గ్రామంలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని వారు లబ్ధిదారులకు సూచించారు అనంతరం గ్రామంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడి రిజిస్టర్ లను తనిఖీ చేశారు భోజన సామాగ్రిని నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి అనుభవాలను ఈ పాఠశాల ద్వారా వారు నేర్చుకున్న విషయాలను తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి ఆ సహ పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, డి ఎల్ పి ఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ పాల్గొన్నారు.

# రైతాంగాన్ని బిఆర్ఎస్ పార్టీ తప్పుదోవ పట్టిస్తోంది

- ప్రజలకు అంతిమంగా మేలు చేసేది కాంగ్రెస్ పార్టీనే
- వనపర్తి ప్రజానీకానికి మాజీమంత్రి క్షమాపణ చెప్పాలి
- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 10 (జనంసాక్షి)**

రైతాంగాన్ని, ప్రజలను బిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలతో తప్పుదోవ పట్టిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి, తెలంగాణ సంపద అంత దోచుకుని ఫామ్ హౌస్ కట్టుకున్న నీచ సంస్కృతిని బిఆర్ఎస్ తీసుకొచ్చిందని విమర్శించారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్యలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, తిరుపతయ్య లు మాట్లాడుతూ... ఏదుల రిజర్వాయర్ నుంచి ఒక్క నీటి చుక్క కూడా వనపర్తి నియోజకవర్గం రైతాంగానికి రాదని తెలిసి కూడా ప్రతిపాదించి , రిజర్వాయర్ నిర్మిస్తే వచ్చే లాభాల కోసం ప్రాకులాడారు గానీ, ఏనాడైనా రైతాంగం కోసం ఒరగబెట్టింది ఏంటో తెలియజేయాలని డిమాండ్ చేశారు. నిన్న జరిగిన గొల్లపల్లి -చీర్కపల్లి రిజర్వాయర్ వద్ద బిఆర్ఎస్ నాయకుల అనుచరులు, వారు పురమాయించిన కొందరు లాపేక్ష కోసం దీక్ష చేపట్టింది ప్రజలందరూ గమనిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ హాయంలో జరగని రిజర్వాయర్ నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తుంటే కళ్ళు మండి అసత్య ప్రచారాలకు తీరలేపేరని మండిపడ్డారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేసిన కాంట్రాక్టు పనులకు.. తక్కువ సమయంలో పనులను త్వరగతిన పూర్తి చేశారని ప్రశంసించింది ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు కాదని ప్రశ్నించారు. అప్పుడు నచ్చిన మేఘారెడ్డి పై




నిరాధారణమైన మాటలు బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలి డిమాండ్ చేశారు. దీక్షను విరమింప చేసేందుకు వచ్చిన హరీష్ రావు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిలు బహిరంగ సభలో గొల్లపల్లి- చీర్కపల్లి రిజర్వాయర్ ప్రస్తావన ఎంత మాత్రం మాట్లాడారో ప్రజానికమందరు గమనించారని గుర్తు చేశారు. గొల్లపల్లి చీర్కపల్లి పరిధిలో ఉన్న 200 ఎకరాల భూమిని టిఆర్ఎస్ నాయకులు కబ్జా చేసిన విషయం గుట్టు రట్టైందని అందుకోసమే వారికి ప్రయోజనం లేకుండా పోతుందని రిజర్వాయర్ పేరుపై రాజకీయం చేస్తున్నారని అన్నారు. నష్టపోయిన రైతాంగానికి అందరికీ పరిహారం చెల్లించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు ఎన్నో ప్రాజెక్టు చేపట్టిన, ఎన్నో సంక్షేమం చేపట్టిన నైతికతతోనే పనిచేస్తుంది అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వాల్యానాయక్, మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎత్తం రవి, పలువురు పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో 'స్వచ్ఛ శ్రీరంగాపూర్' కార్యక్రమం

- చీపుర్లు చేతపట్టి రోడ్లను శుభ్రం చేసిన సర్పంచ్ మద్దిలేటి, వార్డు సభ్యులు





**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 10 (జనంసాక్షి)** 99 రోజుల 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శుక్రవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సర్పంచ్ మద్దిలేటి ఆధ్వర్యంలో స్వచ్ఛ శ్రీరంగాపూర్' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చీపుర్లు చేతపట్టి పోచమ్మ గుడి నుంచి సంత బజారు వరకు గల రోడ్లను శుభ్రం చేశారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖాజా, వార్డు మెంబర్లు పుష్పలత, శారదమ్మ, వంశీ, భాస్కర్, రాజ్యలక్ష్మి, చిట్టెమ్మ, శేఖర్, మన్నెమ్మ బాలచంద్రయ్య, సుధ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బోరు వేసి నీటి సమస్య తీర్చిన సర్పంచ్ దివ్యవాణి ప్రశాంత్ గౌడ్



**కొండాపూర్ ఏప్రిల్ 10 (జనంసాక్షి):** మండల పరిధిలోని తోగర్ పల్లి గ్రామంలో తాగునీటి బోరు వేసి నీటి సమస్యను గ్రామ సర్పంచ్ దివ్యవాణి, పరిష్కరించారు. గ్రామంలోని 11వ వార్డుకు సంబంధించిన ప్రజలు వార్డు మెంబర్ అక్కమొల్ల సామేల్ కు నీటి సమస్య విషయమై వార్డు ప్రజలు తెలుపగా తక్షణమే గ్రామ సర్పంచ్ దివ్యవాణి ప్రశాంత్ గౌడ్ కు తెలిపి వెంటనే బోర్ పాయింట్ చూసి బోర్ వేయించారు. నీరు పుష్కలంగా పడటంతో శుక్రవారం రోజు బోరు మోటర్ బిగించి నీటి సమస్యను తీర్చారు. అందుకు వార్డు ప్రజలు గ్రామ సర్పంచ్ దివ్యవాణికీ, వార్డు మెంబర్ సామెల్ ,కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ. గ్రామ ప్రజలు నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని ఎండాకాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వార్డు మెంబర్ సామిల్ మాట్లాడుతూ. నాపై నమ్మకం ఉంచి నన్ను వార్డు మెంబర్గా గెలిపించినందుకు వార్డు ప్రజలకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.వార్డుకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే సర్పంచ్ గారితో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అక్కమొల్ల వినేయ్,వార్డు మెంబర్లు అక్క మోల్ల సామెల్, సౌందర్య సాగర్,ఆనంద్, మాజీ వార్ద్ మెంబర్ అక్కమొల్ల రత్నయ్య, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడ్డ యువకుడి అరెస్టు



**న్యాల్ కల్, ఎప్రిల్ 10, (జనంసాక్షి):** కిరాణా షాపులో చోరీకి పాల్పడ్డ ఓ యువకుడిని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు హద్నూర్ ఎస్సై సుజిత్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో వివరాలను వెల్లడిస్తూ.. మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి కిరాణా షాపులో శుక్రవారం తెల్లవారు జామున గ్రామానికి చెందిన యువకుడు వడ్డెర నాగన్న (20) కిరాణా షాప్ తాళాలను పగల గొట్టి షాపులోకి చొరబడి చోరీకి పాల్పడ్డాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు అతి త్వరలోనే చోరీకి పాల్పడ్డ నిందితున్ని పట్టుకున్నారు. ఈ మేరకు రూ:3400 స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## మండల ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్టు



వెల్దండ ఏప్రిల్ 10 (జనంసాక్షి): తెలంగాణ ముదిరాజ్ మహా సభ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ముదిరాజుల హక్కుల సాధనకై అందులో భాగంగా ముదిరాజులను బిసి (డి) గ్రూప్ నుంచి (ఏ)గ్రూపులో కలపాలని మరియు బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కోకాపేట్ లో ముదిరాజుల భవనానికి కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో భవన నిర్మాణం చేపట్టాలని అలాగే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బాదేపల్లి మల్లయ్య ముదిరాజ్ ,యూత్ మండల అధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్, వార్డు సభ్యులు పిల్లి దేవేందర్,మత్స్యకార సొసైటీ కమిటీ డైరెక్టర్ మిరియాల యాదయ్య , రంగరాతి శ్రీశైలం, పుట్ట కొండల్, అన్నెపు కృష్ణ లను చలో హైదరాబాద్ సందర్భంగా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగినది.

## మీసేవ కేంద్రాలపై విచారణ



మల్దకల్ ఏప్రిల్ 10(జనంసాక్షి): మల్దకల్ రెవెన్యూ అధికారులతో కుమ్మక్కైన మీసేవా ఆపరేటర్లచే సామాన్య ప్రజలు దోపిడీకి గురవుతున్నారని వచ్చినా ఆరోపణపై జిల్లా ఈ మేనేజర్ శివ స్పందిస్తూ ఈ విషయంపై మల్దకల్ మీసేవా ఆపరేటర్లు, రెవెన్యూ అధికారులతో రహస్య విచారణ నిర్వహించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. విచారణలోని ముఖ్యాంశాలు క్రింద ఇవ్వబడ్డాయి: అదనపు మొత్తాల కోసం మీసేవా ఆపరేటర్లు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు నిరాధారమైనవి. విచారణ చేయగా,మల్దకల్ తహసీల్దార్ ఘాన్సీ రాణి తెలిపారు.ఇటువంటి స్వభావం గల ఒక్క ఫిర్యాదు కూడా వారి కార్యాలయానికి రాలేదు గానీ,మరెక్కడా నివేదించబడలేదు.ఈ ఆరోపణను అవాస్తవంగా పరిగణించవచ్చు, మీసేవ ద్వారా అందిన దరఖాస్తులన్నీ సేవా స్థాయి ఒప్పందం (SLA) కాలపరిమితులలోనే ఖచ్చితంగా ప్రాసెస్ చేయబడతాయి. మీసేవ దరఖాస్తులను ఉద్దేశపూర్వకంగా పెండింగ్‌లో ఉంచుతున్నారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. జిల్లా మొత్తంలో అన్ని మండలాలతో పోలిస్తే మల్దకల్ మండలంలోనే మీసేవ సర్టిఫికెట్ల పెండింగ్ అత్యల్పంగా ఉందని ఆర్ఐలు, జీపీఓల నివేదికలను మీసేవ ఆపరేటర్లు తారుమారు చేస్తున్నారన్న ఆరోపణలు మరోసారి పూర్తిగా అవాస్తవం కేవలం ఊహాజనితమని తహసీల్దార్ తెలియజేశారు. ఆ ప్రతికూల వార్తా కథనంలో లేవనెత్తిన ఆరోపణలన్నీ ఊహాజనితమైనవి, ఆధారరహితమైనవి యోగ్యత లేనివి.ఆ కథనం దురుద్దేశంతో ప్రచురించబడిందని స్పష్టమవుతోంది.

## గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

– ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత



పెద్ద శంకరంపేట ఏప్రిల్ 10 (జనంసాక్షి): గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత పెద్దశంకరంపేట సర్పంచ్ జంగం రేణుకలు అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని పూసల గల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా అందుతున్న పథకాలను గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 9 నుండి 23వ తేదీ వరకు పోషణ్ పక్వాడ పథకం ద్వారా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సరళ. అనురాధ సుజాత ఏఎన్ఎంలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికారమే లక్ష్యం

– జిల్లా అధ్యక్షుడు మొరుగు వీరేష్



అయిజ ఏప్రిల్ 10 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్యాయాల నేపథ్యంలో "బీసీ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం" అని నూతనంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మొరుగు వీరేష్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీలు జనాభాలో సుమారు 50 శాతం పైగా ఉన్నప్పటికీ, అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థాయిలో వారి ప్రాతినిధ్యం కేవలం 20శాతం పరిధిలోనే ఉండటం దురదృష్ట కరమన్నారు. ఈ అసమానత ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, బీసీలు ఇప్పటికీ రాజకీయంగా పక్కన పడేసి ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయో గించబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బీసీలకు రాజ్యాంగబద్ధమైన రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల వారి హక్కులు పూర్తిగా రక్షించబడటం లేదని, విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లోనూ వారు వెనుకబడిన పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఈ పరిస్థితులను మార్చడానికి బీసీల కోసం, బీసీల చేత, బీసీల ద్వారానే స్థాపించబడిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ కీలక వేదికగా నిలుస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నడుస్తున్న పార్టీ లో చేరడం గర్వకారణమని, జిల్లాలో బీసీలను రాజకీయంగా చైతన్యపరచి, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తానని మొరుగు వీరేష్ స్పష్టం చేశారు.

బీసీ రాజ్యాధికార సాధన కోసం ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిస్తూ, సమాన హక్కులు, సమాన అవకాశాలు సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## పీఎం సంసద్ ఖేల్ ఉత్సవ్

# మండలస్థాయి క్రీడా పోటీలకు ఘన ఆరంభం



మద్దూరు ఏప్రిల్ 10 (జనంసాక్షి) పీఎం సంసద్ ఖేల్ ఉత్సవ్‌లో భాగంగా మద్దూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గ రాష్ట్ర నాయకులు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దాగిఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం లక్ష్యంగా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ ఉత్సవ్‌ను నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా అతిపెద్ద క్రీడా వేదికగా నిలుస్తున్న ఈ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవా లని పిలుపునిచ్చారు. పార్లమెంట్ పరిధిలో ఈ క్రీడలను విజయవంతంగా నిర్వహించడంలో ఎంపీ అరుణమ్మ కృషి విశేషమని పేర్కొంటూ, ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాలకృష్ణప్ప, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సవిత, పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ మండల క్రీడా నిర్వాహకులు, బీజేపీ మండల అధ్యక్షులు శంకర్, కేశవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తలారి సాయులు, రాజు గౌడ్, రాములు, రాఘవేందర్, డీకే భరత్, గద్దమీది శ్రీనివాస్, మైపాల్, భాస్కర్, శ్రీశైలం, రాజశేఖర్, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సవిత, పీడీలు వెంకటప్ప, కతలప్ప, కృష్ణవేణి, పీఈటీలు బసంత్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని ఉత్సాహ భరిత, క్రీడాస్ఫూర్తి నిండిన వాతావరణంలో పోటీలను విజయవంతం చేశారు.

## పేట రామాలయం ప్రథమ వార్షికోత్సవానికి ముస్తాబు



పెద్ద శంకరంపేట ఏప్రిల్ 9 (జనంసాక్షి): పెద్ద శంకరంపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి పునః ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవ ఏర్పాట్లకు రామాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ప్రథమ వార్షికోత్సవ పురస్కరించుకొని శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు తెలిపారు. గణపతి పూజ పుణ్యాహవాచనం శ్రీరామ మూల మంత్ర వాహనము స్వామివారికి ప్రత్యేక అలంకరణ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రథమ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## గాంధీభవన్ ముట్టడికి తరలి వెళ్తున్న ముదిరాజులను అరెస్ట్ చేసిన పోలీసులు





పెద్ద శంకరంపేట ఏప్రిల్ 10 (జనంసాక్షి): ముదిరాజుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదు లోని గాంధీ భవన్ ముట్టడికి తరలి వెళ్తున్న పెద్ద శంకరంపేట మండల ముదిరాజ్ నాయకులను శుక్రవారం పెద్ద శంకరంపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ గతంలో ముదిరాజు లను బిసి డి గ్రూపు నుండి బీసీ ఏ గ్రూప్‌లోకి మార్చాలన్నారు .. కోకాపేట దగ్గర ఐదు ఎకరాలలో ముదిరాజ్ భవన్ నిర్మించాలని చట్టసభల్లో ముదిరాజ్ లకు జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ నాయకులు పల్లెబోయిన పున్నయ్య. సాయిలు వెంకటేశం రాములు ఆయా గ్రామాల ముదిరాజ్ నాయకులను కార్యకర్తలను పేట ఏఎస్ఐ సంగమేశ్వర్ పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ కు తరలించి ముందస్తు చేశారు..

# జంతువులపై దాడి చేసింది చిరుత పులే...తేల్చిన అధికారులు

- సీసీ పుటేజ్‌లో రికార్డు అయిన చిరుత సంచారం
- ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు





**మల్దకల్ ఏప్రిల్ 10(జనంసాక్షి)**
అదిగో పులి.. ఇదిగో పులి అంటూనే నెలలు గడిచాయి. ఎక్కడ ఎప్పుడు ఏవిధంగా దాడిచేస్తుందోనంటూ స్థానికులు ప్రతి నిత్యం భయంతో బెంబెలెత్తిపోతున్నారు. చిరుత కదలికలపై నిఘా పెట్టిన అటవీ ప్రాంతంలో ప్రత్యేక సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో గురువారం రాత్రి చిరుత సంచరిస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఈ మేరకు అటవీశాఖ అధికారులు చిరుతను ఏ విధంగా బోనులో బంధించాలనే కోణంలో పథకాలు రచిస్తున్నారు. శుక్రవారం అటవీ ప్రాంతంలో అధికారులు పర్యటించి మరో సారిచిరుత కదలికలపై నిఘా పెట్టే అవకాశం ఉంది. ఎట్టకేలకు చిరుతను బంధీచేసే యత్నంలో అటవీశాఖ అధికారులు ముమ్మరంగా చర్యలు చేపట్టారు.గత కొన్ని నెలలుగా మల్దకల్ మండలంలో సంచరిస్తున్న చిరుతను ఎట్టకేలకు ఫారెస్టు అధికారులు కనిపెట్టారు. మల్దకల్ మండలంలో ఆయా గ్రామాలల్లోమూగ జీవులపై గుర్తు తెలియని జంతువు దాడిచేసి చంపేస్తుంది. దీనిపై ఆందోళన చెందిన రైతులు జిల్లా అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. కచ్చితంగా చిరుత జాడలే అని దృవీకరించారు.తాజాగ నేతువానిపల్లి గ్రామంలో చిరుత సంచరిస్తున్నట్లు స్థానికులు అనుమానించడంతో చిరుత కదలికలను గమనించేందుకు అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగ్గారు.ఈ మేరకు అటవీశాఖ అధికారులు గురువారం నేతువానిపల్లి అటవీ ప్రదేశంలో ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. చనిపోయిన ఓ మూగ జీవిని అటవీలో వేసి సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షించారు. మూగజీవిని చిరుత పులి దాడి చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయింది. ఇప్పటి వరకు గ్రామ శివారులో 8 జంతువులు చిరుత దాడిలో మృతి చెందగా మరో జంతువుపై దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.రైతులు తమ జంతువులను ఇంటిదగ్గర ఉంచుకోవాలని, వ్యవసాయపొలాల దగ్గర జంతువులను ఉంచరాదని అటవీశాఖ అధికారులు ఆదేశించారు.

# 3వ వరోజు కొనసాగుతున్న విద్యుత్ ఆర్టిసన్ల ఉద్యోగుల సమ్మె




**గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 10 (జనంసాక్షి);**
విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని విద్యుత్ ఆర్టిసన్ జేఏసీ నాయకులు రాజు స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు ఆనాటి శాసనసభ పక్ష నేత,ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టిసన్ ఉద్యోగుల సమస్యలు ఖచ్చితంగా పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. నేటికీ అధికారం చేపట్టి 18 నెలలు అయినా నేటికీ మా ఆర్టిసన్ సమస్యల గురుంచి కనీసం మాట్లాడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంస్థలో 23వేల మంది ఆర్టిజన్ ఉద్యోగులకు స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తమకు ఏపీ ఎస్ ఇబి రూల్స్ అమలు చేయాలనీ, విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయలని,2016 నుండి మిగిలిపోయిన కార్మికులను ఆర్టిసన్ లుగా గుర్తించి తమ డిమాండ్లను పరిష్కరించాలని డివిజన్ ఆఫీసు ముందు సమ్మె చేపట్టి నిరసన తెలిపారు.ఆర్టిసన్ కార్మికులు చేస్తున్న ౹జుజు 1104 యూనియన్ నాయకులు ఆర్టిసన్ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయభద్ధమైనదని తమ సంపూర్ణ సహాయ, సహకారలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ కో కన్వీనర్ పరుమల రాజు, కన్వీనర్ రఫీ,కో చైర్మన్ క్రాంతి, రామకృష్ణ,కృష్ణ,సతీష్, శ్రీనివాసులు,రవి, నరేంద్ర, అనంత్ రెడ్డి, కుమార్, రాఘవేంద్ర మరియు ఆర్టిసన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయానికి 60 వేల వీరాళం

- న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్



**శివ్వంపేట ఏప్రిల్ 10 (జనంసాక్షి):** మన సంపాదనలో కొంత భాగాన్ని దైవిక ధార్మిక కార్యక్రమాల కోసం వినియోగించినప్పుడే మనకు నిజమైన సంతృప్తి లభిస్తుందని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, సంఘ సేవకుడు జిన్నారం శివ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. శివ్వంపేట మండలం భీమ్లా తండాలో నిర్మిస్తున్న శ్రీ జగదాంబ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణం, ఆ తర్వాత జరిగే పూజది కార్యక్రమాలకు శివకుమార్ గౌడ్ శుక్రవారం ఆలయ నిర్వహకులకు రూ.60 వేల విరాళంగా ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత తండా వాసులు శివకుమార్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసీ, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం సుర్యకుమార్ గౌడ్, బుచ్చునాయక్, సర్పంచ్ లక్ష్మి దుర్గనాయక్, మాజీ సర్పంచ్ చెన్నానాయక్, తండా నాయకులు చెన్నానాయక్, రమేష్ నాయక్, నరేష్ నాయక్, కొంతాన్ పల్లి సత్య నారాయణ గౌడ్ లతో పాటు తండా ప్రజలు ఉన్నారు.

## చుంచనకోట శివారులో మహిళా మృతదేహం





**చేర్యాల ఏప్రిల్ 10 (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని చుంచనకోట శివారులో శుక్రవారం మహిళా మృతదేహాన్ని చూసిన స్థానికులు చేర్యాల పోలీసులకు సమాచారం అందించారు. పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని గుర్తుతెలియని మృతదేహంగా గుర్తించి కేసు నమోదు చేసుకొని విచారణ జరుగుతున్న క్రమంలో సోషలో మీడియాలో గుర్తుతెలియని మహిళా మృతదేహం,మహిళా వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలు, మృతురాలి నల్లటి బుర్కా తో పాటు ఎర్ర రంగు నైటీ ధరించింది మేడలో తాళిబొట్టుతో పాటు తాయత్తు ఉందని తెలుపుతూ పోస్ట్ చేయడంతో మృతురాలి వివారాలు తెలిసినట్టు స్థానిక పోలీసులు తెలిపారు. మృతురాలి పేరు ఎస్ కె. జరీనా (38) తుర్కా కాశి ఆలింపుర్ బచ్చన్నపేట మండలం అని గుర్తించారు. మృతురాలి మరణానికి గల కారణాలు విచారణ చేపట్టారు.

## అర్బన్ వనం తెలంగాణ ప్రాజెక్టు అమలుపై అవగాహన



**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 10 (జనంసాక్షి):**
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల,వెంకటాపూర్ నాగరాల, నాగసానిపల్లి గ్రామంలో కోర్ కార్బన్‌ఎక్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో "కార్బన్ వనం తెలంగాణ" ప్రాజెక్టు అమలు జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా తోటలు పెంచడం ద్వారా కార్బన్ క్రెడిట్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో ఎంపికైన కొంతమంది రైతులకు కార్బన్ రివ్యూ కింద ప్రతి రైతుకు రూ.1000 చొప్పున ముందస్తుగా ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. మిగతా రైతులకు కూడా అదే విధంగా తరువాత దశల్లో చెల్లింపులు చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. గ్రామాల రైతులను సందర్శించే ముందు వనపర్తి కలెక్టర్ కార్యాలయంలో హెచ్‌ఓ కృష్ణయ్య గారిని కలిసి ప్రాజెక్టు వివరాలు మరియు కార్బన్ చెల్లింపుల విధానం గురించి వివరించి అనుమతి తీసుకుని కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో కోర్ కార్బన్‌ఎక్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున,ఇంటి మురళీకృష్ణ (ప్రాజెక్ట్ ఆఫీసర్),నన్నం అశోక్ (అసోసియేట్ కన్సల్టెంట్),గుడిసె ధర్మన్న (ఫీల్డ్ కోఆర్డినేటర్) పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యం

- జకినాలపల్లి సబ్ స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం
- కల్వకుర్తి ఏడిఈ శంకర్



**ఊర్కొండ ఏప్రిల్ 10, (జనంసాక్షి);**
మండలంలోని జకినాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడినందున పవర్ ట్రాన్స్ఫర్మర్ (పి టి ఆర్) సామర్థ్యం పెంచడం జరిగిందని రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే లక్ష్యమని కల్వకుర్తి ఏ డి ఈ శంకర్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని జకినాలపల్లి, ఇప్పపహాడ్,ఊర్కొండపేట,నర్సంపల్లి,గుండ్లగుంటపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా ను నిలిపివేసి శుక్రవారం రోజు సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పనుల దృష్ట్యా అత్యవసర మరమ్మతులు మరియు పి టి ఆర్ నిర్వహణ పనులు చేపట్టడం జరిగిందని విద్యుత్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడి ఈ శంకర్ తో పాటు ఇంచార్జ్ ఏ ఈ శ్రీనివాస్, లైన్మెన్ శేఖర్ , విద్యుత్ సిబ్బంది ఉప సర్పంచ్ రాజశేఖర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా హరికిషన్ నాయక్




**వెల్దండ ఏప్రిల్ 10 (జనంసాక్షి):**
వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మూడవత్ హరికిషన్ నాయక్ శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హరికిషన్ నాయక్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మండల స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి

**జోగిపేట ఏప్రిల్ 10( జనంసాక్షి):**

జేఎస్ఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ను అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రముఖ రియల్ వ్యాపారులు సురోత్తం రెడ్డి, సార శివ కుమార్ ఆధ్వర్యంలో జోగిపేట సూపర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో 8 టీంలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ,కౌన్సిలర్లు, శివ శేఖర్, పట్లోళ్ల ప్రవీణ్, నాని, పట్లోళ్ల శ్రీనివాస్, అరుణ్, రాజశేఖర్, గూడెం మల్లయ్య, సై లేని, నాగరత్నం గౌడ్, మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్, రామకృష్ణ,నిర్వాహకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## జూదరుల పట్టివేత

**పాపన్నపేట, ఏప్రిల్ 10 (జనంసాక్షి):**

జూదం ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. శుక్రవారం పోడ్చన్ పల్లి శివారులో కొందరు బొమ్మ బొరుసు ఆడుతున్నట్లు పక్కా సమాచారంతో ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో తనిఖీలు చేపట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు. రూ. 3.485 నగదుతో పాటు 6 చరవాణి లను స్వాధీనం చేసుకన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ వివరించారు .

## పెద్దమ్మ తల్లి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**– నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి**





**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):**

పెద్దమ్మ తల్లిదయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో పెద్దమ్మ తృతీయ వార్షికోత్సవంలో భాగంగా గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బోనాల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. పోతరాజుల గావు కేకలు, డప్పు చప్పుల మధ్య ఊరంతా ఏకమై పసుపు కుంకుమ బోట్లతో అందంగా అలంకరించిన బోనాలను వీధుల గుండా ఊరేగిస్తూ పెద్దమ్మ దేవాలయం చుట్టూ తిప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పండ్ల గంప, సదరు బోనాన్ని ఎత్తుకున్నారు. అంతకుముందు పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేను, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మేఘమాల, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సంతోష్ కుమార్, స్థానిక సర్పంచ్ యోహాన్, ఆయా గ్రామ్షల సర్పంచులు లంబాడి వినోద్, రమణ, సొసైటవైచైర్మన్ చిన్నారం ప్రభాకర్, మాజీ చైర్మన్ నర్సింలు, సొసైటీ కార్యదర్శి రాములు, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఇంద్రసేనారెడ్డి, ఆరే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):**

రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు వీలుగా అరైవ్ అలైవ్ వీక్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా అరైవ్ అలైవ్ వీక్లో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

పిలుపునిచ్చారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు కొనసాగనున్న అరైవ్ -- అలైవ్ కార్యక్రమాలలో భాగంగా,అదనపు కలెక్టర్ నగేష్, సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ



రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు వీలుగా. అరైవ్ అలైవ్ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరైవ్ – అలైవ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు సహా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని అన్నారు. 13వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామా కమిటి , రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. అదేవిధంగా రిటైర్డ్ టీచర్లు, డాక్టర్లు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కూడిన రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, ఈ కమిటీలో కనీసం ముగ్గురు మహిళలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని అన్నారు. ఎక్కడైనా రోడ్ల పక్కన గుంతలు,పాడుబడిన బావులు ఉంటే పూడ్చివేయించాలని, ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు. 15వ తేదీన చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డేగా జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. 16 తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారు ప్రజలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. అలాగే, వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కాగా, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స ఎలా చేయాలి, క్షతగాత్రులను సత్వరమే సమీప ఆసుపత్రికి తరలించడం వంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణకు కృషి చేసిన వారిని గుర్తించి సన్మానించాలని సూచించారు. 18వ తేదీన ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించే వారిని గుర్తిస్తూ, వారికి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 16న మండల స్థాయిలో నిర్వహించే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సభల్లోనూ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రధాన కూడళ్ళలో మానవహారాలు జరపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అంకితభావంతో కృషి చేయాలని అన్నారు.

జిల్లా ఎస్ పి డి. వి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా లో బ్లాక్ స్పార్ట్స్ గుర్తించి, సైన్ బోర్డ్స్, ఏర్పాటు పై పి పి టి ద్వారా వివరించారు. అలైవ్ అరైవ్ కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి రోడ్డు సేఫ్టీ పై అవగాహనా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని ఎస్పీ పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలు ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఎక్కువగా పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ ,రెవిన్యూ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రవాణా అన్ని శాఖల జిల్లా అధికారులు పోలీసు యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ప్రాణరక్షక కవచం..ద్విచక్ర వాహన దారులు విధిగా ధరించాలి..

**– ఆర్సీ పురం ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమం..**







**రామచంద్రపురం,ఏప్రిల్ 10(జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు ఆర్సీ పురం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మంజీరా పైప్‌లైన్ రోడ్ వద్ద హెల్మెట్ వినియోగంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించిన పోలీసులు, తల గాయాల వల్లే అధిక శాతం మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల్లో ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి వారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆర్. విద్యా సాగర్ రెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా కుటుంబాన్ని కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీస్తుందని హెచ్చరించారు. భద్రత దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని, రానున్న రోజుల్లో ప్రత్యేక డ్రైవ్‌ల ద్వారా నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రాములు, ఎస్సై జి. మల్లన్న, ఏఎస్సై మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ఆవశ్యకత గురించి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూను ఖచ్చితంగా అమలు చేయాలి

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 10 (జనంసాక్షి):**
ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూను ఖచ్చితంగా అమలు చేయడంతో పాటు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ బీసీ కళాశాల విద్యార్థుల సంక్షేమ హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గదులు, వంటశాల (కిచెన్), స్టాక్ రూమ్‌ను పరిశీలించి హాస్టల్‌లో అందిస్తున్న అన్ని సదుపాయాలను తనిఖీ చేశారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విచారించిన కలెక్టర్, సమస్యలు ఉంటే వెంటనే తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలని, అవి త్వరితగతిన పరిష్కరించబడతాయని సూచించారు.
కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. మెనూను ఖచ్చితంగా అమలు చేయడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే హాస్టల్‌కు నాణ్యమైన బియ్యం సరఫరా జరుగుతోందా అని అడగగా, అధికారులు నాణ్యమైన బియ్యం అందుతోందని తెలిపారు. కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి హాస్టల్ సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకోగా,



విద్యార్థులు అన్ని సౌకర్యాలు బాగున్నాయని తెలిపారు.
డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీలో సదుపాయాలు కల్పించాలి. కలెక్టర్ రాజపేట గ్రామ శివారులోని డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనిని సందర్శించారు. అక్కడ స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రధాన రహదారికి కలిసే కనెక్టివిటీ రోడ్ విషయం సహా, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని స్థానికులు తెలియజేయగా, వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యుత్ శాఖలో ఆర్టీజన్ కార్మికుల సమ్మె

**– ఆర్టీజన్ కార్మికుల సమ్మెకు సి.ఐ.టి.యూ. వెంకట్రామిరెడ్డి మద్దత్తు**


**నారాయణపేట ఏప్రిల్10 (జనంసాక్షి):**
విద్యుత్ శాఖలో ఆరుగాలం ఎండనక వాననక రాత్రింబవళ్లు కష్టపడేది ఆర్టీజన్ కార్మికులు మరియు మీటర్ రీడర్స్ తక్కువ జీతాలకే శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తారు, కానీ వీరి న్యాయమైన డిమాండ్ల నెరవేర్చటంలో ప్రభుత్వం తాత్సారం చేయటం హేయమైన చర్యగా సిఐటియు జిల్లా నాయకులు వెంకట్రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నారాయణపేట డివిజన్ కార్యాలయం ముందు మూడవరోజు సమ్మె నిర్వహిస్తున్న ఆర్టీజన్ కార్మికులకు ఆయన మద్దతు తెలిపారు. ఆర్టీజన్ కార్మికుల న్యాయమైన కోరికలను



ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన దుయ్యబట్టారు. ఆర్టీజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్ అమలు చేయడంలో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందోనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చాలీ, చాలని జీతభత్యాలు ఉన్నప్పటికీ ఏ చిన్న గాలి దుమారం వచ్చి విద్యుత్తు సరఫరా నిలిచిపోతే వెంటనే వాటిని సరిచేసేందుకు ఆర్టీజన్, కార్మికులు ముందుంటారని ఆయన అన్నారు. కావున మీ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు సిఐటియు మద్దతు కచ్చితంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు. అవసరమైతే సమ్మె చేస్తూ తాము జైలుకు వెళ్లేందుకు అయినా సిద్ధంగా ఉంటామని అన్నారు. ఆర్టీజన్ కార్మికుల కోరికలు నెరవేరే వరకు మా మద్దతు ఉంటుందని వెంకట్రామారెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మూడవరోజు కార్యక్రమంలో 1104 యూనియన్ సర్కిల్ ప్రెసిడెంట్ పోలెమోని గోవింద్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు , డివిజన్ అడిషనల్ సెక్రటరీ మహేష్ గౌడ్ లు మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.వి.ఎ.ఈ జె.ఏ.సి. డివిజన్ ఛైర్మన్ నర్సింలు, దిల్ దార్, పాల్గొన్నారు.

# గొంతులో ఇరుక్కున్న మటన్ ముక్కలు తీసిన డాక్టర్ అమర్ సింగ్





**తూప్రాన్ ఏప్రిల్ 10 (జనంసాక్షి):**
విందు దావతులో మటన్ ముక్కలు గొంతులో ఇరుక్కొని ఊపిరాడక స్పృహ తప్పి పడిపోగా వెంటనే బంధువులు తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రం కు తరలించగా గొంతులో నుండి మటన్ ముక్కలను తొలగించినట్లు డాక్టర్ అమర్ సింగ్ తెలిపారు. హక్కింపేటకు చెందిన మల్లయ్య అని వ్యక్తి తూప్రాన్ లో బంధువుల దావతులు పాల్గొన్నారు దావతు లో మటన్ భోజనం మటన్ ముక్కలు గొంతులో ఇరుక్కోవడంతో స్పృహ తప్పి పడిపోయాడు వెంటనే బంధువులు తూప్రాన్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రం తరలించారు విషయం తెలుసుకున్న డాక్టర్ అమర్ సింగ్ వెంటనే తన సహా సిబ్బందితో సహా ఇబ్బందితో మల్లయ్య గొంతులో మల్లె గొంతులు ఇరుక్కున్న మటన్ ముక్కలను తీసేశారు. ప్రాథమిక చికిత్సచేశారు. గొంతులో నుండి మటన్ ముక్క తీయడంతో మల్లయ్య ఊపిరి పీల్చుకున్నారు. ప్రాణాపాయం నుండి నుండి బయటపడానని సంబర పడుతూ క్షేమంగా ఉన్నారు. సాయంత్రం అతని ని కుటుంబీకులు ఇంటికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ అమర్ సింగ్ మాట్లాడుతూ అతను క్షేమంగా ఉన్నాడని, ప్రాథమిక చికిత్స చేసినట్లు చెప్పారు.

# కాలభైరవునికి కూష్మాండ దీపారాధన



**సదాశివాపేట ఏప్రిల్ 10(జనంసాక్షి):**
సదాశివపేట మండలంలోని అరుర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ కాలభైరవ స్వామికి శుక్రవారం కూష్మాండ దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శుక్రవారం కాలభైరవునికి అత్యంత ప్రతికరమైన రోజు కలాష్టమి సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మడుపతి సంతోష్ స్వామి ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి,ప్రత్యేకంగా అలంకరణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలాష్టమి సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామి,మహాలక్ష్మి ,కుబేర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆలయంలో కుష్మాండ దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు మడుపతి సంతోష్ స్వామి మాట్లాడుతూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాలభైరవ స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు. ఈ రోజు దీపారాధన చేయడం వల్ల సకల పాపాలు తొలిగి ఆయురారోగ్యలు, భోగభాగ్యాలు , ఆయురారోగ్యాలతో ఉంటారనితెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు.

# గద్వాల మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**– జిల్లా మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ**



**గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 10 (జనంసాక్షి):**
యాసంగి సీజన్ 2025-26కు సంబంధించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గద్వాల మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల, మల్దకల్, ధరూర్, గట్టు, కేటి దొడ్డి మండలాల రైతుల కోసం ఈ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయబడినట్లు పేర్కొన్నారు. రైతులు పండించిన మొక్కజొన్నను ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం క్వింటాల్‌కు రూ.2400/- చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఒక ఎకరాకు 25 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేయబడునని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావడానికి ముందు టోకెన్ తీసుకోవాలని సూచించారు. ఎ.ఈ.ఓ. ధ్రువీకరణ పత్రము,పట్టాదారు పాసుబుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఈ పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా మార్కెటింగ్ అధికారి సూచించారు. ఈ కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి మార్కెట్ యార్డ్ చైర్మన్,, మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీ చైర్మన్, మాజీ సింగిల్ విండో చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ఏడీఏ, జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి, పి ఏ సి ఎస్ సెక్రటరీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# డిసిసి జనరల్ సెక్రటరీగా సంకాపురం రాముడు

**– సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**అయిజ ఏప్రిల్ 10 (జనంసాక్షి)**
అయిజ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జోగుళాంబ గద్వాల జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీగా మాజీ సింగల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు నియమితులైన సందర్భంగా వారికి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, కౌన్సిలర్స్ ఎస్ మద్దిలేటి, రాజు నారాయణ, దేవేందర్, సులోచనమ్మ, యువ నాయకులు కురువ వీరేష్ పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

**– హాజరైన సర్పంచ్ స్వర్ణలత**

**కోహెడ ఏప్రిల్ 10:(జనంసాక్షి):** మండలంలోని తీగలకుంట పల్లి గ్రామం లో శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో 6 నెలలు నిండిన చిన్నారుల తల్లులకు పోషకాహారాలు, వాటి విలువల గురించి చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత - సురేందర్ రెడ్డి హాజరయ్యి చిన్నారుల తల్లులకు పోషకాహార విలువ ల గూర్చి తెలుపుతూ వారికి ఆరోగ్యకరమైన ఆహారం అందించి, వారి ఎదుగుదల కు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలు కూల్చివేయ్యాలి

**– దళితుల భూములకు రక్షణ కల్పించాలి**



**మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 10(జనంసాక్షి):** పాలమూర్ పట్టణ కేంద్రం లో దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కేటాయించి న స్థలాన్ని, కొందరు వ్యక్తులు అక్రమంగా భూములు కబ్జా చేసి, ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు. అట్టి అక్రమ నిర్మాణాలు కూల్చివేసి, వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని, దళితుల భూములను కాపాడాలని ఈ రోజు పాలమూర్ పట్టణ కేంద్రం లో ని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఎస్ సి భూముల పరిరక్షణ సమితి నాయకులు మల్లెపోగు శ్రీనివాస్, బాలరాజు ఆధ్వర్యంలో పిర్యాదు చెయ్యడం జరిగింది. తక్షణమే మంత్రి జిల్లా కలెక్టర్ విచారణ చేసి, అక్రమ నిర్మాణాలు కూల్చివేత కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ సందర్బంగా సమితి నాయకులు మంత్రి , జిల్లా కలెక్టర్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్ర సురేష్,జుట్ల రవికుమార్,నర్సిములు, అంజి,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న మల్లికార్జున స్వామి ప్రథమ వార్షికోత్సవం

**– పలువురు పీఠాధిపతులు రాక**
**– సర్పంచ్ పట్లోల సంగారెడ్డి**



**రాయికోడు, ఏప్రిల్ 10, (జనంసాక్షి):** మండల పరిధిలోని యూసుపూర్ గ్రామంలో గల శ్రీ శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 12 న నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ పట్లోళ్ల సంగారెడ్డి తెలిపారు. ఉదయం 5 గంటల నుండి దేవాలయం లో శాస్త్రుత్తంగా పలు పూజా కార్యక్రమాలు, హోమాలు, తదితర దైవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీచుకుంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ సోమలింగేశ్వర స్వామీజీ,ధనసిరి ఆశ్రమ పీఠాధిపతి శివ చార్య స్వామీజీలు హాజరవుతున్నట్లు చెప్పారు.వారి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పుణ్య కార్యక్రమంలో గ్రామ పెద్దలందరితోపాటు వివిధ గ్రామాలలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

# త్రాగునీటి ఎద్దడి నివారణకై సర్పంచ్‌లతో సమీక్ష

**న్యాల్ కల్, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :** భూగర్భ జలాలు అడుగంటుతున్న వేళ, పూర్తిస్థాయిలో త్రాగునీటిని అందించలేని మిషన్ భగీరథ, బోరు బావుల్లో నీరు తగ్గడం, లీకేజీలు, తదితర కారణాలతో గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొనే ఆస్కారం ఉందని, ఎద్దడి నివారణకు ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో ఎద్దడిని ఎదుర్కోవాలని మండల ఇన్చార్జి ఎంపీడీఓ నరేష్, మండల ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి అంగద్ కుమార్ లు సూచించారు. గ్రామ పంచాయతీల వారీగా త్రాగునీటి సౌకర్యాలు, ఎద్దడి నివారణపై చేపట్టాల్సిన చర్యలపై సర్పంచులతో సమీక్ష నిర్వహించారు.



# “పల్లె పల్లెకు సీపీఐ ప్రజల వద్దకు సీపీఐ”

**– కొమురవెల్లిలో ప్రారంభించిన సీపీఐ నేత అందె అశోక్**

**కొమురవేల్లి(జనంసాక్షి):** పల్లె పల్లెకు సిపిఐ ప్రజల వద్దకు సిపిఐ ఇంటింటా తిరుగుతూ ప్రజా సమస్య తెలుసుకొని ప్రజా ఉద్యమాలకు చేయూతనివ్వాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలో ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని పోరాటాల పార్టీకి సహకరించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటమే ఏకైక మార్గమని,



కార్మికులు, కర్షకులు, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐకి ప్రతి ఇంటి నుంచి మద్దతు రావాలని కోరారు. ప్రజా ఉద్యమాలే పాలకులను కట్టడి చేయగలవని, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన స్పష్టం చేశారు. ఎర్ర జెండాతోనే పేదలు, కార్మికుల, నిరుద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పోరాటాల పార్టీకి బలమైన చేయూతనివ్వాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్, మండల సహాయ కార్యదర్శి బూరుగు సత్తయ్య గౌడ్, డివిజన్ నాయకులు నంగి కనకయ్య, సుంకోజు రజిత, నంగి సత్తయ్య, రాజు, మల్లేశం, కరుణాకర్, తదితరులు ఉన్నారు.

# వెల్దుర్తి మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో పోషణ్ పక్వాడ పక్షోత్సవం



**వెల్దుర్తి ఏప్రిల్ 10 (జనంసాక్షి):** వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్లు ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన పోషణ్ పక్వాడ పక్షోత్సవం శుక్రవారం నిర్వహించారు వెల్దుర్తి అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఆదర్శ్ మరియు వార్డు మెంబర్లు పోషన్ పక్వాడ్ పక్షోత్సవాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి వచ్చే గర్భిణీలు పాలిచ్చే తల్లులకు ప్రత్యేకంగా జీరో నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు పోషకాహారం ఎదిగే పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహార అందించాలని ఆయనసూచించారు జంక్ ఫుడ్డు పూర్తిగా మానేయాలని అన్నారు ఆకుకూరలు సీజన్లో దొరికే పండ్లు ఆకుపచ్చగా పసుపు పచ్చగా ఉండే ఆకు కూరగాయలను ఎక్కువగా పిల్లలకు ఇవ్వాలని సూచించారు పిల్లల ఎదుగుదలలో సమస్యలు ఉన్నట్లయితే సరైన ఎత్తుకు తగిన బరువు వయసుకు తగిన ఎత్తు లో ఏమైనా లోపాలుంటే ప్రతినెల అంగన్వాడి కేంద్రంలో బరువు ఎత్తులు తీసి తక్కువ బరువుతో ఉంటే వారికి బాలామృతం ప్లస్ ఇవ్వటం జరుగుతుందని సూచించారు గ్రామంలోని ప్రతి ఇంటికి పోషణ పక్వాడ సమాచారం అందించే విధంగా కృషి చేస్తామన్నారు పోషణ్ బి లాంటివి నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నారుల తల్లిదండ్రులు ఏఎన్ఎం ఆశ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే

**– ఘనంగా సన్మానించిన రైతులు**



**బెజ్జంకి,ఏప్రిల్ 10(జనంసాక్షి):** బెజ్జంకి మండలం గూడెం గ్రామంలో 63 ఎకరాల 18 గుంటల భూమికి సంబంధించిన మ్యూటేషన్,భూసర్వే సమస్యలను పరిష్కరించి 35 మంది దళిత లబ్ధిదారులను పట్టాదారులుగా మార్చేందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణను ఆర్టిఐ ప్రచార కమిటీ ఫౌండర్,చైర్మన్ రాచూరి మల్లికార్జున్,ఎక్స్ ప్యాక్స్ చైర్మన్,కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాసరి మల్లికార్జున్ మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించి న్యాయం చేశారని పేర్కొన్నారు. ఈ భూములకు విద్యుత్ సౌకర్యం,వ్యవసాయ బావులు కల్పించాలని విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సముద్రాల లక్ష్మణ్,రెడ్డిగాని రాజు,మామిడి అనిల్, మీసాల అంజయ్య,బోయిని కొమురయ్య,ఎలుక రాజు,మాతంగి లక్ష్మణ్,కన్నం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యాలయం ప్రారంభం

**– హాజరైన నాబార్డ్ తెలంగాణ సిజిఎం ఉదయ భాస్కర్**



**ఉర్కొండ ఏప్రిల్ 10, (జనంసాక్షి);** రైతులు తమ పంటలకు మెరుగైన ధర పొందడానికి, ఉత్పాదకతను పెంచడానికి మరియు నేరుగా మార్కెటింగ్ చేసుకోవడానికి ఒక గొప్ప అవకాశమని ,ఇది రైతు సభ్యుల ఆదాయాన్ని పెంచే ప్రాథమిక లక్ష్యంతో పనిచేస్తుందనీ, దీని ద్వారా అవసరమైన మార్కెటింగ్ సేవలు, సాంకేతికత మరియు పెట్టుబడి మద్దతు లభిస్తుందనీ నాబార్డ్ తెలంగాణ సిజిఎం ఉదయ భాస్కర్ తెలియజేశారు. మండలంలోని మండలం ముచ్చర్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజు రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ పి ఓ) కార్యాలయాన్ని ప్రారంభించారు.

సందర్భంగా మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యులుగా చేరడం ద్వారా, రైతులు సంఘటితమై తమ పంటలను తామే అమ్ముకోవచ్చుఅని,2013 కంపెనీల చట్టం ప్రకారం, ఎఫ్ పి ఓ రిజిస్టర్ కాబడి, కార్పొరేట్ సంస్థ వలె పనిచేస్తాయనీ పంట మార్కెటింగ్, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సేకరణ, మరియు కోత అనంతర నిర్వహణలో మద్దతు లభిస్తుందనీ,చిన్న మరియు సన్నకారు రైతులకు సహాయం చేయడానికి, నబార్డ్ మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఎఫ్ పి ఓ లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ నాబార్డ్ డి డి ఎం,షణ్ముఖ చారి, నాగర్ కర్నూల్ డి డి ఎం మనోహర్ రెడ్డి గ, ఎన్జీవో ఈకో క్లబ్ చైర్మన్ చంద్రశేఖర్, ఎఫ్ బి ఓ చైర్మన్ కె శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వినీత రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చంద్రశేఖర్ , పశు సంవర్ధక శాఖ నాగర్ కర్నూల్ జిల్లా డాక్టర్ జ్ఞాన శేఖర్, విజయ డైరీ డిడి సత్యనారాయణ, మహారాజ ఎఫ్ పి ఓ డైరెక్టర్ మిద్దెల హరి మోహన్ రెడ్డి రైతు సోదరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల తల్లితండ్రులు శ్రద్ధ తీసుకోవాలి

– మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది
– ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ ఏప్రిల్10 (జనంసాక్షి):** ప్రస్తుత పరిస్థితిల్లో పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని అందించడమే పెద్ద ఆస్తి అని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు బారసాల, అన్న ప్రాసనం, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను చేపట్టారు. అలాగే అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం తరపున మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆహార విషయంలో జాగ్రత్త వహిస్తూ పోషకాహారాలను తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంపాదించిన ఆదాయంలో 40% అనారోగ్యాలకు ఖర్చు చేస్తున్నామని, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించాలని, అవి పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. గుడ్లు, బాలామృతం లాంటి పోషకాహారాలను అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్నారని వాటిని సద్వినియోగ




పర్చుకోవాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఆహార లోపంతో పిల్లలు బలహీనులుగా తయారవుతున్నారని, వారికి శక్తివంతమైన ఆహారాన్ని అందించాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ప్రవంతి కరుణాకర్, డీడబ్ల్యుఓ హేమా భార్గవి, డిఆర్ డిఓ శ్రీనివాసరావు, ఏపీవో అంజిరెడ్డి, ఏపీఎం సంగమేశ్వర్, మెడికల్ ఆఫీసర్ రఘువరన్, వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్ కిష్టయ్య, మానెమ్మ, శశికళ, గండెమ్మ, మహిపాల్, కరుణాకర్, కరీముద్దీన్, సాలం, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకారం

**వెల్దండ ఏప్రిల్ 10 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకార సమావేశం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీసీసీ కార్యవర్గంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడుగా మండలానికి చెందిన భూపతి రెడ్డి, కార్యదర్శులుగా మూడావత్ మోతిలాల్ నాయక్, బాణావత్ శంకర్ నాయక్ మరియు మండల పార్టీ అధ్యక్షుడిగా మూడవ హరికిషన్ నాయక్ లు ఎన్నికైన సందర్భంగా.. వారి ప్రమాణ స్వీకార మహోత్సవానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కమిటీ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్ లు ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని పుష్పగుచ్చం అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్,జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ చల్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,




యువ నాయకులు కొమ్ము అంజయ్య, కడారి శ్రీనివాస్ యాదవ్, జయరాం నాయక్, గుత్తి చంద్రశేఖర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

– కలెక్టర్ ప్రతిమా సింగ్
– ఘనంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్‌లో భాగంగా యోగా కార్యక్రమం

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. శుక్రవారం ఉదయం మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా. యోగా కార్యక్రమం ,ప్రపంచ హోమియోపతి (ఆయుష్ డే) కు జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అదనపు కలెక్టర్ నగేష్ , మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, డీవైస్పీ ప్రసన్నకుమార్ , జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి వశిష్ట యోగా కేంద్రం ప్రసిద్ధ యోగా గురువులు ఆకుల రవి, పతంజలి యోగ గురువు మనోరంజని, తో కలిసి హాజరై కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
యోగా గురువు ఆకుల రవి అధికారులతో ఆసనాలు చేయించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులు పోలీస్ యంత్రాంగం ఆయుష్ సిబ్బంది, క్రీడాకారులు క్రీడాభిమానులతో కలిసియోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ వయో, లింగ భేదం లేకుండా అందరూ యోగాను సాధన చేయాలన్నారు. .పురాతన కాలం నుం చి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మానవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యమన్నారు. యోగ అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సాధనంగా గుర్తించబడిందని, రోజువారీ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, శరీరానికి శక్తి మరియు మనసుకు ప్రశాంతత లభిస్తాయని, యోగా మన శరీరానికి, మనసుకు సమతుల్యతను అందించే సాధనమని తెలిపారు.







యోగా సాధన ద్వారా జీవనశైలిలో మార్పు వస్తుందని, అనేక వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇతర శాఖల అధికారులు పతంజలి, వశిష్ట యోగా సంస్థ ప్రతినిధులు, క్రీడాకారులు ఇతర ప్రభుత్వ విద్యార్థినిలు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మాదావానంద స్వామి పాదుక పూజ

– సిద్ధి వినాయక టౌన్ షిప్‌లో స్వామిచే పూజలు

**జోగిపేట ఏప్రిల్ 10 (జనంసాక్షి):** అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని సిద్ధి వినాయక టౌన్షిప్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యం లో మాధవానంద సరస్వతి కరకమలములచే మహా పూజ కార్యక్రమం నిర్వహించారు. చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాధవానంద స్వామి హాజరై ముందుగా అక్కడ ఉన్న బయటి హనుమాన్ల విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు,



అనంతరం టౌన్షిప్ ను శుద్ధిచేసి పూజా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఇక్కడ హాజరైన భక్తులు స్వామివారికి పాదుకపూజ నిర్వహించారు, అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి కమిషనర్ రవీందర్ మున్సిపల్ కౌన్సిలర్లు పట్లూరిశివ శేఖర్, ప్రదీప్ గౌడ్, సై లేని, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ, కాంగ్రెస్ నాయకులు దుద్దాల శ్రీనివాస్ పులుగం శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్యోతి రావు పూలె జయంతి వేడుకలను జయప్రదం చెయ్యండి

**మెదక్ ఏప్రిల్ 10 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలో సామాజిక సంస్కరణల నాందికర్త, సమాజ స్థాపన స్ఫూర్తి దాత, బడుగుల వెలుగు రేఖ మహాత్మా జ్యోతిబాపూలే 200 వ,జయంతిని జయప్రదం చెయ్యాలని మెదక్ జిల్లా బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్ పిలుపుఇచ్చారు జిల్లా లోని బీసీ



సంఘం నేతలు ప్రజాప్రతినిధులు కుల సంఘాలు ఉద్యగ సంఘాలు ఆయా గ్రామాలలో,మండల, నియోజక వర్గ పరిధిలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లొ జరిగే ఈ ఉత్సవాలను జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ప్రారంభిస్తారని ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే డా,మైనం పల్లి రోహిత్ జాయింట్ కలెక్టర్ నగేష్ తోపాటు జిల్లా అధికారులు పాల్గున్నాట్టున్నారని చెప్పారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

– మండల నాయకులు రవి నాయక్

**ఖిల్లా ఘనపురం , 10, ఏప్రిల్, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు దిశ కమిటీ జిల్లా సభ్యులు రవి నాయక్ మాట్లాడుతూ గురువారం గొల్లపల్లి లో రిజర్వాయర్ వద్దు అంటూ దీక్షలో కూర్చున్న కొందరు రైతులను వారి దీక్షను విరమింప చేసి నా మాజీ మంత్రి హరీష్ రావు, నిరంజన్ రెడ్డి లు అక్కడి రైతులను తప్పుదోవ పట్టేలా చేస్తున్నారని అక్కడి సభలో వారు మాట్లాడుతూ గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించవద్దు అని చెప్పడం జిల్లా ప్రజలు మాజీ మంత్రులు చెప్తున్నా మాటలకు నవ్వుతున్నారని అన్నారు, ఏది ఏమైనా రైతులకు అవసరమయ్యే గొల్ల పల్లి రిజర్వాయిర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే నిర్మాణం పనులను చేపడుతుంది, స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి రైతుల పక్షపతి ఈ రిజర్వాయిర్ పూర్తి అయితే వనపర్తి నియోజక వర్గం లో ప్రతి మండలానికి సంవత్సరం లో పన్నెండు నెలలు సాగు, త్రాగు నీరు నిత్యం రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉంటుంది అని ఈ సందర్బంగా రవి నాయక్ అన్నారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, ఆగారం ప్రకాష్, కొత్త గొల్ల కృష్ణయ్య,క్యామా రాజు,క్యామా శ్రీ రాములు, మునుగాలా బాబు,గంజాయి రమేష్,వార్డు సభ్యులు లింగ స్వామి, లచ్చి రెడ్డి, నాగేశ్వర్, విజయ లక్ష్మి, శివ, నవీన్, యాదయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీలో 'టీజీ ఎస్పీఎఫ్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### 500 మందికి పైగా టెస్టులు

### 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ

### చీఫ్ గెస్టుగా టీజీ ఎస్పీఎఫ్ అదనపు డీజీ స్వాతి లక్రా

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(టీజీ ఎస్పీఎఫ్) ఆధ్వర్యంలో శాసనసభ, శాసనమండలి ప్రాంగణంలో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమానికి తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అదనపు డీజీ స్వాతి లక్రా ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే సిబ్బంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని, ఇలాంటి వైద్య శిబిరాలు వారి శారీరక, మానసిక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మందికి పైగా పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో అసెంబ్లీ పోలీస్ సిబ్బంది, అసెంబ్లీ సిబ్బందితో పాటు పబ్లిక్ గార్డెన్స్‌కు వచ్చే వాకర్స్ కూడా ఉన్నారు. శిబిరంలో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడంతో పాటు, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ప్రజా పాలనలో భాగంగా కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, ప్రభుత్వ యంత్రాంగం, సామాన్య ప్రజల ఆరోగ్యంపై కూడా దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అధికారులు వెల్లడించారు. తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, అసెంబ్లీ ప్రాంగణంలోనే ఇటువంటి నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చినందుకు సిబ్బంది, వాకర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం విజయవంతం కోసం కృషిచేసిన వారిలో టీజీ ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పీ తిరుపతి, ఇన్ స్పెక్టర్ ఎం భాస్కర్, హెడ్ కానిస్టేబులు సీహెచ్ పోతులూరు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య దార్ల నెమలికన్నులకు పురస్కారం






**హైదరాబాద్ (జనంసాక్షి) :** హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు 2023లో రచించిన ఆత్మకథ 'నెమలి కన్నులు' గ్రంథానికి శరత్ సాహితీ కళాస్రవంతి (కరీంనగర్) సబ్బని నాగమ్మ -మల్లేశం సాహితీ పురస్కారం - 2025 ప్రకటించారు. ఈనెల మూడవ వారంలో జరిగే సంస్థ వార్షికోత్సవం, కరీంనగర్ లో జరిగే సభలో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారికి పదివేలనూటపదహారు రూపాయల నగదు, జ్ఞాపికలతో సత్కరిస్తారని ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి సంకేపల్లి నాగేంద్ర శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. నెమలికన్నులు తన ఆత్మకథలు మొదటి భాగమనీ, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ ఆత్మకథ రాశానని ఆచార్య దార్ల చెప్పారు. సుమారు ఇరవైఐదు సంవత్సరాల బోధనానుభవంతో పాటు, సుమారు 24 గ్రంథాలను రచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గుర్రం జాషువా జాతీయ పురస్కారాలు వంటివి ఆయన గతంలో అందుకున్నారు. ఆయన రచనలు వివిధ విశ్వవిద్యాలయాలలో రిఫరెన్స్ పుస్తకాలుగా పాఠ్యాంశాలుగా ఉన్నాయి. ఈ పురస్కారం రావడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

## పీడియాట్రిక్ కేర్‌ను బలోపేతంచేస్తున్న అంకురా హాస్పిటల్స్




**హైదరాబాద్ (జనంసాక్షి) :** పిల్లల వైద్య రంగంలో కేసుల క్లిష్టత పెరుగుతున్న నేపథ్యంలో, అత్యంత ప్రత్యేకమైన సమన్వయంతో కూడిన చికిత్స అవసరం పెరుగుతున్న దృష్ట్యా, అంకురా హాస్పిటల్ తన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE) ఫర్ పీడియాట్రిక్ కేర్‌ను మరింత బలోపేతం చేస్తున్నట్లు ప్రకటించింది. అంకురా హాస్పిటల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది వివిధ పీడియాట్రిక్ సూపర్ స్పెషాలిటీలను ఒకే సమగ్ర వ్యవస్థలో కలిపి, క్లిష్టమైన అధిక ప్రమాదం ఉన్న కేసులను ఖచ్చితత్వంతో, వేగంగా నిర్వహించే మల్టీడిసిప్లినరీ మోడల్‌ను అందిస్తుంది. ఆధునిక నిర్ధారణ పరికరాలు, మినిమల్లి ఇన్వేసివ్ సర్జరీ నైపుణ్యం, అత్యాధునిక లెవల్ 3 NICU PICU సౌకర్యాలు, పూర్తిస్థాయి పీడియాట్రిక్ వార్డులు 24 గంటల క్రిటికల్ కేర్ టీమ్స్‌తో ఈ జశీజు త్వరిత నిర్ధారణ, సమగ్ర వైద్య ప్రణాళిక మెరుగైన ఫలితాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇమ్యునాలజీ, రుమటాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, పల్మనాలజీ, న్యూరాలజీ, సర్జరీ, ఆర్థోపెడిక్స్ వంటి అరుదైన సూపర్ స్పెషాలిటీలలో దీని నైపుణ్యం, బహుళ వ్యవస్థలతో సంబంధం ఉన్న క్లిష్ట రోగాలను ఒకే చోట చికిత్స చేయడానికి వీలు కల్పిస్తోంది. దీంతో అంకురా ప్రముఖ రిఫరల్ సెంటర్‌గా నిలుస్తూ, ప్రత్యేక పీడియాట్రిక్ వైద్య సేవల లోటును పూరిస్తోంది. ఇటీవలి సంవత్సరాల్లో, పిల్లలలో రోగాల సంఖ్య మాత్రమే కాకుండా వాటి క్లిష్టత కూడా గణనీయంగా పెరుగుతున్నట్లు వైద్యులు గమనిస్తున్నారు. జన్యుపరమైన లోపాలు, న్యోనేటల్ సమస్యలు, అభివృద్ధి సంబంధిత మరియు ఇమ్యునాలజికల్ వ్యాధులు వంటి అనేక పరిస్థితులు ఇప్పుడు మల్టీడిసిప్లినరీ చికిత్సను అవసరం చేస్తున్నాయి. చాలా మంది పిల్లలు అనేక వైద్యుల్ని సంప్రదించిన తరువాత మాత్రమే ఆసుపత్రికి చేరుతుండటంతో, తొందరగా నిర్ధారణ మరియు సమగ్ర వైద్య నిర్వహణ మరింత కీలకంగా మారింది. ముఖ్యంగా తోడ్పడుతున్న డాక్టర్ వి.వి.ఎస్. చంద్రశేఖరం ప్రముఖ పీడియాట్రిక్ సర్జన్ మరియు యూరాలజిస్ట్. పిల్లల్లో 900కు పైగా లాపరోస్కోపిక్ కిడ్నీ సర్జరీలు నిర్వహించిన అనుభవం ఆయనకు ఉంది, ఇది ఈ విభాగంలో ప్రపంచ స్థాయిలో విశేషమైనది. హైదరాబాద్ తృతీయ స్థాయి వైద్య కేంద్రంగా అభివృద్ధి చెందడంతో, క్లిష్టమైన పిల్లల కేసులను నిర్వహించడంలో అంకురా హాస్పిటల్ పాత్ర మరింత బలపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మధ్యప్రదేశ్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాల చిన్న పట్టణాల నుండి పెద్ద సంఖ్యలో రిఫరల్స్ రావడం, అధునాతన బాల వైద్య సేవల అవసరాన్ని మరియు నగరాల్లో నైపుణ్య కేంద్రీకరణను స్పష్టంగా చూపిస్తోంది. ఈ సందర్భంగా అంకురా హాస్పిటల్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు వున్నం మాట్లాడుతూ, "సమయానికి సరైన ప్రత్యేక వైద్యం అందితే పిల్లల ఆరోగ్య ఫలితాల్లో గణనీయమైన మార్పు సాధ్యమవుతుంది. మా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేయడం ద్వారా, సరైన సమయంలో సరైన వైద్యం అందేలా సమగ్ర విధానాన్ని అమలు చేస్తున్నాం" అని తెలిపారు.

## సఫైర్ ఈక్విటీ లాంగ్-షార్ట్ ఎస్ఐఎఫ్‌ను ప్రారంభించిన ఫ్రాంక్లిన్ టెంప్లెటన్ సఫైర్



**ముంబై (జనంసాక్షి) :** ఫ్రాంక్లిన్ టెంప్లెటన్ (ఇండియా) ఈరోజు తన స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఎస్.ఐ.ఎఫ్.) కింద తొలి ఆఫర్‌గా సఫైర్ ఈక్విటీ లాంగ్-షార్ట్ ఎస్.ఐ.ఎఫ్. ప్రారంభాన్ని ప్రకటించింది. ఇది ఎస్.ఐ.ఎఫ్. ఫ్రేమ్‌వర్క్‌లోని ఒక ఈక్విటీ లాంగ్-షార్ట్ ఫండ్, నిఫ్టీ 500లోని స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా లార్జ్, మిడ్ మరియు స్మాల్ క్యాప్ విభాగాల్లో విభిన్నమైన ఎక్స్‌పోజర్‌ను అందిస్తుంది. సఫైర్ ఈక్విటీ లాంగ్ షార్ట్ ఎస్.ఐ.ఎఫ్., క్రమబద్ధమైన స్టాక్ ఎంపిక, డైనమిక్ అలొకేషన్, మరియు బలమైన రిస్క్ మేనేజ్‌మెంట్‌పై ఆధారపడిన ప్రత్యేక, మోడల్ ఆధారిత క్వాంటిటేటివ్ వ్యూహం ద్వారా వివిధ మార్కెట్ చక్రాల్లో దీర్ఘకాలిక మూలధన వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఫండ్‌కు సంబంధించిన ఎన్.ఎఫ్.ఓ., సబ్‌స్క్రిప్షన్ ఏప్రిల్ 10, 2026 నుంచి ఏప్రిల్ 24, 2026 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా ఫ్రాంక్లిన్ టెంప్లెటన్ - ఇండియా అధ్యక్షుడు అవినాష్ సాత్వాలేకర్ మాట్లాడుతూ, "ప్రస్తుతం పెట్టుబడిదారులు వేగంగా మారుతున్న మార్కెట్ దశలను ఎదుర్కొంటున్నారు. అందువల్ల క్రమశిక్షణతో కూడిన, అనువైన పెట్టుబడి వ్యూహాల ప్రాముఖ్యత మరింత పెరిగింది. ఎస్.ఐ.ఎఫ్. అధిక రిస్క్‌ను స్వీకరించగల పెట్టుబడిదారుల కోసం రూపొందించబడింది. ఇది తగిన విధంగా ఎక్కువ రాబడుల అవకాశాన్ని అందించడంతో పాటు, పన్ను పరంగా కూడా సమర్థవంతంగా ఉంటుంది. సాంప్రదాయ మ్యూచువల్ ఫండ్‌లతో పోలిస్తే, ఎస్.ఐ.ఎఫ్. ప్రత్యేకత ఏమిటంటే, ఇవి తమ నెట్ ఆస్తులలో 25% వరకు షార్ట్ పొజిషన్లు తీసుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. దీంతో మార్కెట్ సవరణల సమయంలో దిగువ రిస్క్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది" అని అన్నారు. ఆయన ఇంకా, "ప్రస్తుతం పెట్టుబడిదారులు వేగంగా మారుతున్న మార్కెట్ దశలను ఎదుర్కొంటున్నారు. అందువల్ల క్రమశిక్షణతో కూడిన సరళంగా మారగలిగే పెట్టుబడి వ్యూహాల ప్రాముఖ్యత మరింత పెరిగింది. "సఫైర్ ఈక్విటీ లాంగ్ షార్ట్ ఎస్.ఐ.ఎఫ్., సిస్టమాటిక్ క్వాంటిటేటివ్ ఇన్వెస్టింగ్‌లో ఫ్రాంక్లిన్ టెంప్లెటన్‌కు ఉన్న దశాబ్దాల అనుభవాన్ని వినియోగిస్తోంది. మా ప్రత్యేక డేటా ఆధారిత క్వాంటిటేటివ్ విధానం, క్వాలిటీ, వ్యాల్యూ, సెంటిమెంట్ ప్రత్యామ్నాయ సూచికలు వంటి 40కి పైగా ఫ్యాక్టర్ల ఆధారంగా స్టాక్స్‌ను విశ్లేషిస్తుంది. అలాగే షార్ట్ అవకాశాలను గుర్తించడానికి ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్ కూడా ఉంది" అని అనారు. మా SIF, క్రమబద్ధమైన మరియు డేటా ఆధారిత క్వాంటిటేటివ్ విధానంపై నిర్మించబడింది. ఇది ఈక్విటీలలో అవకాశాలను అంచనా వేస్తూ, నిర్దిష్ట లాంగ్-షార్ట్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా రిస్క్‌ను సమర్థంగా నిర్వహిస్తుంది." సఫైర్ ఈక్విటీ లాంగ్ షార్ట్ ఎస్.ఐ.ఎఫ్. పోర్ట్‌ఫోలియో మేనేజర్ అరిహంత్ జైన్ మాట్లాడుతూ, "ఈ వ్యూహానికి ఆధారమైన పరిమాణాత్మక మోడల్, ముందంజ వెనుకబడిన సూచికల విస్తృత సమాహారాన్ని ఉపయోగించి స్టాక్స్‌ను విశ్లేషించేలా రూపొందించబడింది. వివిధ మార్కెట్ పరిస్థితుల్లో భిన్నమైన ఫ్యాక్టర్లు భిన్నంగా పనిచేస్తాయని ఇది గుర్తిస్తుంది. ఈ ఫ్రేమ్‌వర్క్, లాంగ్ ఎక్స్‌పోజర్‌తో పాటు ఎంపిక చేసిన షార్ట్ పొజిషనింగ్ కోసం స్టాక్స్‌కు సిస్టమాటిక్‌గా స్కోర్లు కేటాయించి, ర్యాంక్ చేస్తుంది. దీంతో మార్కెట్ మార్పులకు సమతుల్యంగా స్పందించే సామర్థ్యం పెరుగుతుంది. రిస్క్ మేనేజ్‌మెంట్‌పై దృఢమైన దృష్టిని కొనసాగిస్తూ, ఈ మోడల్ పరిస్థితులకు అనుగుణంగా మారేలా రూపొందించబడింది" అని అన్నారు.

## సిద్ధిస్ పాఠశాలలో రోబోటిక్స్ ప్రదర్శన ఘనంగా నిర్వహణ

**హైదరాబాద్ (జనంసాక్షి) :** నిన్న సిద్ధిస్ పాఠశాల, ఆల్విన్ కాలనీ బ్రాంచ్-1, చక్రధారి నగర్‌లో రోబోటిక్స్ ప్రదర్శన ఎంతో వైభవంగా జరిగింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను అద్భుతంగా ప్రదర్శించారు. వివిధ రకాల రోబోట్స్, సైన్స్ మోడల్స్‌తో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ సత్య సర్ మాట్లాడుతూ, "భవిష్యత్తు టెక్నాలజీదే. విద్యార్థులు చిన్న వయస్సులోనే సైన్స్, టెక్నాలజీపై ఆసక్తి పెంచుకోవాలి. సిద్ధిస్ పాఠశాలలో మేము అంతర్జాతీయ ప్రమాణాల విద్యను అందిస్తున్నాము. మా విద్యార్థులు 24 అంతర్జాతీయ పాఠశాలల మధ్య నిర్వహించిన రోబోటిక్స్ పోటీలలో వరుసగా 3 సార్లు ప్రథమ బహుమతి సాధించడం మా గర్వకారణం. అలాగే IIT, ఒలింపియాడ్ ఫౌండేషన్ కోర్సులతో పాటు AI, రోబోటిక్స్‌లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాము. భవిష్యత్తులో మా విద్యార్థులు అద్భుతాలను సృష్టిస్తారు" అని తెలిపారు. అంతేకాకుండా, విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడానికి IELTS, GRE, TOEFL వంటి అంతర్జాతీయ ఇంగ్లీష్ ప్రమాణాల ఆధారంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శనను చూసిన తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, తమ పిల్లలను సిద్ధిస్ పాఠశాలలో చదివించడం పట్ల గర్వంగా ఉందని చెప్పారు. సిద్ధిస్ పాఠశాల ఎప్పటికప్పుడు కొత్త అవకాశాలను సృష్టిస్తూ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. అదేవిధంగా గజులరామారంలో కొత్త బ్రాంచ్‌ను కూడా ప్రారంభించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం సిద్ధిస్ పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

